

# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

## 'తల్లికి వందనం'పై రోతరాతలు!

వైసీపీ, నీలి మీడియాపై భగ్గుమన్న మంత్రి నిమ్మల

7

## భారీగా ఐపీఎస్‌ల బదిలీలు

- పలు జిల్లాలకు కొత్త ఎస్పీలు
- 9 మందికి పోస్టింగ్ లేదు

8

• శుభ్ ఆశీర్వాద్



అంబానీ ఇంట అనంత్ - రాధిక పెళ్లి ఆనందం ఆకాశాన్నంటింది. కుటుంబసభ్యులు, బంధువులు, స్నేహితుల మధ్య వైభవోపేతంగా సాగిన వివాహం అనంతరం నిర్వహించిన శుభ్ ఆశీర్వాద్ వేడుకలో నిండైన జీవితం గడపాలని ఆశీర్వదిస్తున్న ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు.

# పేదరికాన్ని పారదోలదాం

ఏ మతానికి సంబంధించిన ప్రార్థనాలయాలైనా ఈ భూమిపై లేకపోతే జైళ్లు చాలవు. నేరాలు, ఘోరాలు ఎన్నో జరిగేవి. సైంటిస్టులు, డాక్టర్లు, పారిశ్రామికవేత్తలు, న్యాయ వ్యవస్థ... ఇలా అందరూ దేవుణ్ని ప్రార్థనలో తరించేవారే. నేనెప్పుడూ వెంకటేశ్వర స్వామినే నమ్ముతాను. నిత్యం రెండు నిమిషాలు దేవుడిని తలుచుకుంటా. దేశంలో తెలుగువారు నెంబర్‌వన్ జాతిగా ఉండాలనే కోరుకుంటా. పేదరికంలేని సమాజాన్ని కాంక్షిస్తా. అందుకు కృషి చేయడం మనందరి బాధ్యత.

- సంపద సృష్టి నుంచే సంక్షేమం సాధ్యం
- కూటమి గెలుపుతో ప్రజా జీవితాల్లో శాంతి
- ధార్మిక, ఆధ్యాత్మిక సంస్థలతోనే స్వాంతన
- అక్షయపాత్ర ఆధ్యాత్మిక సేవకు అభినందనలు
- అక్షయపాత్రకే మళ్లీ అన్న క్యాంటీన్లు
- ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టీకరణ
- కొలనుకొండ గోకుల క్షేత్రం సందర్శన
- అనంత శేష స్థాపన కార్యక్రమానికి హాజరు

2లో



## పొలిటికల్ పెన్‌కౌంటర్



ఉరుములేమి ఎప్పుడు మీదపడుతుందో అర్థంగాక భయంతో వణుకుతున్న వైకాపాలు.. పిట్టలదొర మాటలతో మేకపోతు గాంభీర్యం చూపుతున్నారు. 'రెడ్‌బుక్'ని కాదు, మేనిఫెస్టోని అమలు చేయండి' అంటూ 'ఎక్స్' హ్యాండిల్ వేదికగా ట్వీట్ చేశారు అంబటి. దెయ్యాలు వేదాలు వల్లిస్తుంటే.. జనం నవ్వుకుంటున్నారు.

మతగ్రంథం పోలికతో
ఆర్భాటం చేసినారు..
మ్యానిఫెస్టొ పరువుదీసి
రాష్ట్రాన్నే ముంచినారు!!

రెడ్డుబుక్కు అమలుకూడ
అంతకంటె ముఖ్యమే!
దగాకోరు వైరస్సును...
పారదోల పుణ్యమే!!

అధికారం ఉన్నపుడు
ఆడినారు డ్యాన్సులు!
అంబటీగారిస్తున్నరు...
సర్కారుకు సలహాలు!!

చిడతభజన బృందాలకు
సంక్షేమం గోలెందుకు..!
ప్రజా ప్రభుత ఉండికదా
రాష్ట్ర బాగు చూసేందుకు!

-మహాదేవ



## ముఖ్యమంత్రికి వినతులు వెల్లువ

పార్టీ కార్యాలయంలో స్వయంగా స్వీకరించిన చంద్రబాబు

- వివరాలు 3 లో..

## రెండేళ్ల సమస్య 24 గంటల్లో పరిష్కారం

- నియామక ఉత్తర్వులు, వేతనాలు లేక మదనపల్లె బీటీ కళాశాల అధ్యాపకుల నరకయాతన!
- ప్రజాదర్బార్‌లో వినతిపత్రం అందించిన అధ్యాపకులు
- 24 గంటల్లో సమస్యను పరిష్కరించిన మంత్రి నారా లోకేష్



4లో



## అధికారంలోకి వచ్చేశామనే అలసత్వం వద్దు

పార్టీ నేతలకు సీఎం చంద్రబాబు సూచన

- ప్రతిరోజూ ఇద్దరు మంత్రులు పార్టీ కేంద్ర కార్యాలయానికి రావాలి
- వినతుల స్వీకరణకు ప్రత్యేక వ్యవస్థ ఏర్పాటు చేయాలి
- సమర్థులకు, కష్టపడ్డవారికే నామినేటెడ్ పదవులు
- వైసీపీ హయాంలో నమోదైన అక్రమ కేసులపై ఆరా

5లో

చైతన్యరథం





# పేదరికాన్ని పారదోలదాం

- సంపద సృష్టి నుంచే సంక్షేమం సాధ్యం
- కూటమి గెలుపుతో ప్రజా జీవితాల్లో శాంతి
- ధార్మిక, ఆధ్యాత్మిక సంస్థలతోనే స్వాంతన
- అక్షయపాత్ర ఆధ్యాత్మిక సేవకు అభినందనలు
- అక్షయపాత్రకే మళ్లీ అన్న క్యాంటీన్లు
- ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టీకరణ
- కొలనుకొండ గోకుల క్షేత్రం సందర్శన
- అనంత శేష స్థాపన కార్యక్రమానికి హాజరు

అమరావతి/ కొలనుకొండ (చైతన్య రథం): ధర్మ రక్షణకు విశ్వాసపూర్వక ధార్మిక సంస్థలుండటం మన అదృష్టమని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. ప్రపంచాన్ని ముందుకు నడిపించేంది కేవలం నమ్మకమేనని, మనకు తెలియని ఏకైక శక్తి దేవుడన్నారు. తాడేపల్లి సమీపంలోని కొలనుకొండలో హరేకృష్ణ గోకుల క్షేత్రంలో శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయ అనంత శేషస్థాపన కార్యక్రమంలో శనివారం పాల్గొన్నారు. సీఎం చంద్రబాబుకు ఆలయ నిర్వాహకులు, అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం సీఎం చంద్రబాబు మాట్లాడుతూ...'ఏ కార్యక్రమాన్నైనా సజావుగా చేయగలుగుతామన్న నమ్మకాన్ని హరేకృష్ణ మూవ్‌మెంట్ మనకు కలిగిస్తుంది. హరేకృష్ణ గోకుల్ కృష్ణ క్షేత్రాలు దేశంలో 20ఉన్నాయి. భారతేతర ప్రపంచంలో 5 ఉన్నాయి. హరేకృష్ణ మూవ్‌మెంట్‌తో పోటీపడి ఇస్కాన్ కూడా కార్యక్రమాలు చేస్తోంది. మధు పండిట్ దాస అనుకున్నది సాధిస్తారు. నమ్మిన సిద్ధాంతం కోసం కష్టపడతారు. సత్యగౌర చంద్రదాస్ కూడా ఐఐటీలో చదివారు. హరేకృష్ణ మూవ్‌మెంట్‌లో ఐఐటీలో చదివిన వారు 50మంది ఉన్నారు. ఇస్కాన్‌లోనూ ఐఐటియన్లు ఉన్నారు. వీరంతా మన దేశ సంస్కృతి, సాంప్రదాయాలు కాపాడటానికి జీవితాలు త్యాగాలు చేసినవారే. హరేకృష్ణ గోకుల క్షేత్రంలో వెంకటేశ్వరస్వామి దేవాలయం ప్రతిష్టాత్మక నిర్మాణం జరుగుతోంది. 216 అడుగల ఎత్తున్న ప్రధాన గోపురంతో వెంకటేశ్వరస్వామి, రాధాకృష్ణ దేవాలయం నిర్మిస్తున్నారు. ఇది ఆధ్యాత్మిక కేంద్రంగా భాసిల్లనుంది' అని సీఎం చంద్రబాబు అన్నారు.

## ప్రార్థనాలయాలు లేకుంటే నేరాలు, ఘోరాలు జరిగేవి

'ఏ మతానికి సంబంధించిన ప్రార్థనాలయాలైనా ఈ భూమిపై లేకపోతే జైళ్లు చాలవు. నేరాలు, ఘోరాలు ఎన్నో జరిగేవి. సైంటిస్టులు, డాక్టర్లు, పారిశ్రామికవేత్తలు, న్యాయ వ్యవస్థ... ఇలా అందరూ తమ విధులు ప్రారంభించడానికి ముందు రెండు నిమిషాలపాటు దేవున్ని ప్రార్థిస్తారు. ఇస్రో శాస్త్రవేత్తలు కూడా దేవుడికి ప్రార్థనలు చేశాకే రాకెట్లు నింగిలోకి పంపుతారు. హరేకృష్ణ మూవ్‌మెంట్ దేవుని సేవ మాత్రమే కాకుండా మానవ సేవ కూడా చేస్తోంది. యూపీలో వంద ఎకరాల్లో 700 అడుగుల కృష్ణుడు దేవాలయాన్ని ఏర్పాటు చేశారు. కొలనుకొండలో 6.5 ఎకరాల్లో దేవాలయాన్ని నిర్మిస్తున్నారు. నేను సాంకేతిక పరిజ్ఞానానికి ఎక్కువ ప్రాధాన్యత ఇస్తాను. 25 ఏళ్లకు ముందు ఐటీని ప్రమోట్ చేస్తే అన్ని దేశాలకు మన దేశానికి చెందిన వారు వెళ్లారు... వారిలో 30 శాతం తెలుగు వారున్నారు. నేను ఎప్పుడూ వెంకటేశ్వర స్వామినే నమ్ముతాను. మా కుటుంబ ఆరాధ్య దైవం వెంకటేశ్వరస్వామి. నిత్యం రెండు నిమిషాలు దేవున్ని తలుచుకుంటా. 2003లో తిరుపతిలో 23 క్లైమోర్ మైన్స్ పేలినప్పుడు నాకు ప్రాణభిక్ష పెట్టింది వెంకటేశ్వరస్వామే. మరింత శక్తి, సామర్థ్యాన్ని ఇవ్వాలని, దేశంలో తెలుగువారు నెంబర్‌వన్ జాతిగా ఉండేలా దీవించాలని కోరుకుంటా. పేదరికంలేని సమాజం మనందరి బాధ్యత కావాలి' అని సీఎం పిలుపునిచ్చారు.

## మంచి చేసే వారికి స్పీడ్ బ్రేకర్లు ఉండవు

'అక్షయపాత్ర యాజమాన్యాన్ని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నా. మధుపండిత్ దాస్ నేతృత్వంలో అక్షయపాత్రను విజయవంతంగా నడిపిస్తున్నారు. శ్రీకృష్ణుడి ఆలయమున్న 10 కి.మీ పరిధిలో ఎవరూ ఆకలితో ఉండకూడదన్న ఆలోచనతో లాలా ప్రభుపాద స్ఫూర్తితో అక్షయపాత్రను ప్రారంభించారు. 23 ఏళ్లలో 400 కోట్లమందికి భోజనం పెట్టారు. వివిధ రాష్ట్రాల్లో మధ్యాహ్న భోజనాన్ని పరిశుభ్రంగా, నాణ్యతతో అందిస్తున్నారు. 22 లక్షల మందికి ప్రతి రోజూ అక్షయపాత్ర ద్వారా ఆహారం అందిస్తున్నారు. కృష్ణాపుష్కరాల సమయంలో 3లక్షల మందికి అన్నం పెట్టారు. అన్న క్యాంటీన్‌కు భోజన సరఫరా కూడా గతంలో అక్షయపాత్రకే అప్పగించాను. భోజన నాణ్యతలో చిన్న ఫిర్యాదు లేకుండా క్యాంటీన్లకు ఆహారం సరఫరా చేశారు. 203 అన్న క్యాంటీన్లు నాడు నిర్వహించాం. కానీ గడిచిన ప్రభుత్వం అన్న క్యాంటీన్లను మూసేసింది. త్వరలోనే అన్న క్యాంటీన్లు పునఃప్రారంభిస్తాం. ఎన్టీఆర్ తిరుపతిలో అన్నదానం ప్రారంభించారు. దాతలకు దేశంలో కొదవలేదు.. నమ్మకం అనే వ్యవస్థ ఉండాలి. అక్షయపాత్ర ఆధునిక వసతులతో కిచెన్‌ను నడిపిస్తోంది. ప్రజల నమ్మకం, భగవంతుడు ఆశీస్సులు హరేకృష్ణ గోకులం వారికి తప్పకుండా ఉంటాయి. పెనుకొండలో లక్ష్మీనరసింహ స్వామి 108 అడుగుల విగ్రహాన్ని ఏకశిలా రూపంలో ఏర్పాటు చేయడానికి ముందుకొచ్చారు. దానికి కూడా గత ప్రభుత్వం అడ్డుపడింది. మంచి చేస్తామని ముందుకొచ్చేవారికి ఈ ఐదేళ్లు స్పీడ్ బ్రేకర్లు ఉండవు. మంచి చేసే వారికి ప్రభుత్వం పూర్తిగా సహకరిస్తుంది. ప్రపంచంలో ఎక్కడా లేని కుటుంబ వ్యవస్థ మన దేశంలో ఉంది. కుటుంబ వ్యవస్థ మనకు అన్ని విధాలా అండగా, రక్షణగా ఉంటుంది. తరతరాలుగా వస్తున్న వారసత్వాన్ని భావితరాలకు అందించాల్సిన బాధ్యత మనందరిపై ఉంది. హరేకృష్ణ గోకులం, ఇస్కాన్‌కు మా ప్రభుత్వం పూర్తిగా అండగా ఉండి, సహకరిస్తుంది' అని సీఎం చంద్రబాబు హామీ ఇచ్చారు.





# కాళ్లుమొక్కితే.. తిరిగి మొక్కుతా!

- నేతల కాళ్లకు దండం పెట్టే సంస్కృతి వద్దు
- ఇది నానుంచే ప్రారంభం: సీఎం చంద్రబాబు
- తల్లిదండ్రులు, గురువు, దేవుడికి మొక్కాలని హితవు

అమరావతి (చైతన్య రథం): 'రాజకీయ నాయకుల కాళ్లకు నమస్కరించే సంస్కృతి మనకొద్దు. నాయకులు ప్రజలకు సేవకులు మాత్రమే.ఆత్మగౌరవాన్ని తగ్గించుకుని నాయకుల కాళ్లమీద పడాల్సిన అవసరం లేదు. వారించినా వినకుండా కాళ్లకు మొక్కుతున్నారు. ఇక నుంచి ఎవరైనా నా కాళ్లకు మొక్కితే,తిరిగి వాళ్ల కాళ్లకు మొక్కుతా. ఇది నానుంచే ప్రారంభమవు తుంది' అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విస్పష్టంగా ప్రకటించారు. శనివారం పార్టీ కేంద్ర కార్యాలయంలో ప్రజలు, నేతలను కలిసిన సందర్భంగా చంద్రబాబు ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రజలు, పార్టీ కార్యకర్తలు, నేతలు తన కాళ్లకు నమస్కారం చేసే సంస్కృతిని మానుకోవాలని సీఎం నారా చంద్రబాబు కోరారు. ప్రజలతో నాయకుడు కాళ్లకు నమస్కారం పెట్టించుకునే సంస్కృతి మంచిది కాదన్నారు.ఎంత వారిస్తున్నా ప్రజలు, కార్యకర్తలు, నాయకులు కాళ్లకు నమస్కారాలు చేస్తున్నారని... ఇలా చేయవద్దని విజ్ఞప్తి చేశారు. తల్లి దండ్రులు, గురువులు, దేవుడికి మాత్రమే కాళ్లకు మొక్కాలని... నాయకులకు కాద న్నారు. రాజకీయ నాయకులు ప్రతిఒక్కరూ ఈ సంస్కృతికి దూరంగా ఉండాలని సూచించారు. వారించినావిన కుండా ఎవరైనా తన కాళ్లకు మొక్కితే... తిరిగి తానూ వాళ్ల కాళ్లు మొక్కుతానని సీఎం స్పష్టం చేశారు. తన సూచన, విజ్ఞప్తి ని అర్థం చేసుకుని సహకరించాలని కోరా రు. ఆత్మగౌరవంతో అంతా నడుచుకోవా లని... కాళ్లకు మొక్కే సంస్కృతి మంచి విధానం కాదని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.

# ముఖ్యమంత్రికి వినతులు వెల్లువ

## పార్టీ కార్యాలయంలో స్వయంగా స్వీకరించిన చంద్రబాబు





అమరావతి(చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో శనివారం వందల మంది నుంచి ముఖ్య మంత్రి చంద్రబాబు వినతులు స్వీకరించా రు. ప్రజల నుంచి వినతులు స్వీకరించేం దుకు ప్రతి శనివారం ముఖ్యమంత్రి చంద్ర బాబు మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యా లయానికి వెళుతున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే ఈ శనివారం ఉదయం కూడా పార్టీ కార్యాలయానికి వెళ్లారు. తనకోసం వేచి ఉన్న ప్రజలు, కార్యకర్తలను కలిశారు. ముందుగా గేటు వద్ద రాజ మండ్రి నుంచి వచ్చిన దివ్యాంగుల నుంచి వినతిపత్రాలు తీసుకున్నారు. అనంతరం మీడియా రూంలో ప్రజలను, కార్యకర్తల ను, వివిధ సమస్యలపై వచ్చిన వారిని కలి శారు. ఆరోగ్య సమస్యలు, భూ వివాదాలు, వ్యక్తి గత సమస్యలపై పలువురు సీఎంకు విన్నవించారు. కార్యకర్తలు,నేతలు మాత్రం నామినేటెడ్ పదవుల్లో తమకు అవకాశం ఇవ్వాలని చంద్రబాబును కోరారు. నాడు తెలుగుదేశం ప్రభుత్వంలో పనిచేసిన బీమా మిత్రలు తమను మళ్లీ విధుల్లోకి తీసుకోవా లని కోరారు. విజయవాడకు చెందిన షేక్ ఆసిన్, మహ్మద్ ఇంతియాజ్ రాజధాని అమరావతి కోసం రూ.1 లక్ష విరాళంగా ఇచ్చారు. ఫర్నిచర్ షాపు నడుపుతున్న వీరు లక్ష విరాళం ఇవ్వడాన్ని చంద్రబాబు అభినందించారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, ఎమ్మెల్సీ అశోక్‌బాబుతో సహా పలువురు నేతలు పాల్గొన్నారు.

### పాపకు రూ.16 కోట్ల ఇంజక్షన్ కోసం సాయం కోరిన బాధితులు

గుంటూరుకు చెందిన వెద్నా ప్రీతమ్ దంపతులు తమ పాప హితైషీను తీసుక వచ్చి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ను కలిశారు. ఏడాది వయసున్న హితైషీ తీవ్రమైన వ్యాధితో బాధపడుతోంది. స్పైన ల్ మసక్యులర్ అట్రోఫీ అనే ప్రాణాంతక వ్యాధితో బాధపడుతున్న పాపకు చికిత్స కోసం వారు ముఖ్యమంత్రిని కలిశారు. పాపకు ఉన్న జబ్బు నయం కావాలి అంటే శ్రీశ్రీస్రవఅంఝ అనే ఇంజక్షన్ ఇవ్వాల్సి ఉంటుంది. దీని ధర రూ.16 కోట్లు కావ డంతో తల్లిదండ్రులు సాయం కోసం ప్రయత్నం చేస్తున్నారు. ఇప్పటికే ఫండ్ రైజింగ్ కార్యక్రమం కూడా చేపట్టారు. మరో నెల రోజుల్లో ఈ చికిత్స అందించా ల్సి ఉందని తల్లిదండ్రులు ముఖ్యమంత్రికి తెలిపారు. దీనిపై వెంటనే పరిశీలన జరుపుతామని ముఖ్యమంత్రి వారికి హామీ ఇచ్చారు. అనంతరం తన చాంబర్ లో నేతలను చంద్రబాబు కలిశారు. పార్టీ అంశాలపై వారితో చర్చించారు.

### వినతులు స్వీకరించిన మంత్రులు

మంత్రులు పార్టీ కార్యాలయంలో అందుబాటులో ఉండాలన్న సీఎం చంద్రబాబు ఆదేశాలతో మంత్రులు అనగాని సత్యప్రసాద్, నిమ్మల రామానాయుడు ఎన్టీఆర్ భవన్‌కు వచ్చి ప్రజల నుండి వినతులు స్వీకరించారు. పార్టీ కార్యాలయం నుంచి చంద్రబాబు వెళ్లిపోయాక కూడా వినతుల స్వీకరణ కార్యక్రమం కొనసాగించారు. మంత్రులు వచ్చేవరకు ఎమ్మెల్సీ అశోక్ బాబు వినతులు స్వీకరించారు.

కార్యాలయానికి వచ్చిన మంత్రులు అనగాని, నిమ్మల రిసెప్షన్ వద్దే కూర్చుని ప్రజల నుండి వినతులను స్వీకరించారు. వినతులు పరిశీలించి సమస్యల పరిష్కారానికి హామీ ఇచ్చారు. వినతుల్లోని అంశాలపై సంబంధిత అధికారులకు మంత్రి అనగాని ఫోన్లు చేసి, బాధితుల వివరాలు చెప్పి సమస్య పరిష్కరించాలని ఆదేశించారు.















## అంబానీ తనయుడి పెళ్లి వేడుకకు హాజరైన చంద్రబాబు దంపతులు

ముంబైలో ముకేష్ అంబానీ తనయుడు అనంత్ అంబానీ వివాహ వేడుకకు సీఎం చంద్రబాబు నాయుడు, ఆయన సతీమణి భువనేశ్వరి హాజరయ్యారు. శుభ్ ఆశీర్వాద్ వేడుకకు హాజరై అనంత్ అంబానీ-రాధిక దంపతులను చంద్రబాబు దంపతులు ఆశీర్వదించారు.



## బ్రిటన్ మాజీ ప్రధానితో లోకేష్ దంపతుల భేటీ



ముంబై: రిలయన్స్ అధినేత ముఖేష్ అంబానీ కుమారుడు అనంత్ అంబానీ వివాహ వేడుకకు ఏపీ మంత్రి నారా లోకేశ్ సతీసమేతంగా హాజరయ్యారు. ముంబైలో జరిగిన ఇదే వివాహ కార్యక్రమానికి వచ్చిన బ్రిటన్ మాజీ ప్రధాని టోనీ బ్లెయిర్‌ను నారా లోకేశ్, బ్రాహ్మణి దంపతులు కలిశారు. పరిపాలన, విద్య, ఆరోగ్యం, రాజకీయ రంగాల్లో ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్(ఏఐ) సాంకేతికత వినియోగం, తదితర అంశాలపై చర్చించారు. వివిధ రంగాల్లో ఏఐ వినియోగం ద్వారా ఆదాయ సృష్టికి గల అవకాశాల గురించి మాట్లాడు కున్నారు. ఈ సమావేశంపై లోకేష్ స్పందిస్తూ...టోనీ బ్లెయిర్‌ను కలవటం సంతోషంగా ఉందన్నారు. ఆయనతో కలిసి పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నామని వెల్లడించారు. ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ గ్లోబల్ ఛేంజ్ ద్వారా ఉమ్మడి అజెండాతో ముందుకు వెళతామని తెలిపారు.ఆదాయం పెంచే మార్గాలపై బ్లెయిర్ సూచనలను అధ్యయనం చేస్తామని తెలిపారు. ఎంతో విలువైన సూచనలు చేసిన టోనీ బ్లెయిర్‌కు ఎక్స్ వేదికగా ధన్యవాదాలు తెలిపారు.

# రెండేళ్ల సమస్య 24 గంటల్లో పరిష్కారం

- నియామక ఉత్తర్వులు, వేతనాలు లేక మదనపల్లె బీటీ కళాశాల అధ్యాపకుల నరకయాతన!
- ప్రజాదర్బార్‌లో వినతిపత్రం అందించిన అధ్యాపకులు
- 24 గంటల్లో సమస్యను పరిష్కరించిన మంత్రి నారా లోకేష్



అమరావతి(చైతన్యరథం): రెండేళ్ల సమస్యను రాష్ట్ర విద్య,ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ 24గంటల్లో పరిష్కరించారు. జగన్ ఐదేళ్ల పాలనలో రాష్ట్రంలోని ఏ వర్గమూ ప్రశాంతంగా నిద్రపోలేదు. బాధితుల్లో వందేళ్లకుపైగా చారిత్రక నేపథ్యం కలిగిన మదనపల్లి బీటీ డిగ్రీ కళాశాల అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది కూడా ఉన్నారు.వారంతా గౌరవప్రదమైన అధ్యాపక వృత్తిలో కొనసాగుతున్న గురువులు. 23 నెలలుగా వారికి న్యాయబద్ధంగా అందాల్సిన నియామక ఉత్తర్వులు, జీతాలు ఇవ్వకుండా గత వైసీపీ ప్రభుత్వం మానసిక వేదనకు గురిచేసింది. మంత్రి లోకేష్ చేపట్టిన ప్రజాదర్బార్‌లో బీటీ కళాశాల అధ్యాపకులు ఈ సమస్యను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. అంతే 24గంటల్లో సమస్య పరిష్కారమయింది. రెండేళ్ల సమస్య 24 గంటల్లో పరిష్కారం కావటంతో వారి ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి. రాష్ట్రంలోనే పేరెన్నిగన్న మదనపల్లి బీటీ డిగ్రీ కళాశాల ఆస్తులను కొట్టేయాలన్న దుర్బుద్ధితో అక్కడి ప్రజలు, విద్యార్థులు, అధ్యాపకుల మనోభీష్టానికి విరుద్ధంగా గత వైసీపీ ప్రభుత్వం 2022, ఆగస్టు 16న కళాశాలను స్వాధీనం చేసుకుంది. ఈ కళాశాలను ప్రభుత్వం స్వాధీనం చేసుకున్నప్పటి నుంచి అటు విద్యార్థులు, ఇటు సిబ్బందికి కష్టాలు మొదలయ్యాయి. స్వాధీనం చేసుకున్న సమయంలో 18మంది అధ్యాపకులు, 14మంది అధ్యాపకేతర సిబ్బందిని ఉద్యోగులుగా గుర్తిస్తూ జాబితా విడుదల చేశారు. ఈ మేరకు ఆనాటి ప్రభుత్వం జి.ఓ.29ని కూడా విడుదల చేసింది. అయితే గత 23నెలలుగా బీటీ కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందికి నియామక ఉత్తర్వులు, జీతాలు ఇవ్వకుండా వైసీపీ సర్కారు వారిని వేధింపులకు గురిచేసింది. ప్రిన్సిపాల్ ఆనంద్‌రెడ్డి.. వైసీపీ పెద్దలతో అంటకాగుతూ 32 మంది సిబ్బందిని అవస్థల పాలు చేశారు. నాలుగునెలలుగా వారికి అటెండెన్స్ కూడా నిలిపివేశారు. ఈ విషయాన్ని సంబంధిత అధ్యాపకులు ఈ నెల 11న ప్రజాదర్బార్‌లో మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్లారు.గౌరవప్రదమైన అధ్యాపక వృత్తిలో కొనసాగుతున్న తమకు రెండేళ్లుగా అపాయింట్‌మెంట్ ఆర్డర్స్, జీతాలు లేకపోవడంతో తమ బతుకుదుర్భరంగా మారిందనివారు ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే స్పందించిన మంత్రి లోకేష్.. బీటీ కళాశాల సిబ్బంది సమస్యను పరిష్కరించాల్సిందిగా కళాశాల విద్య ఉన్నతాధికారులను ఆదేశించారు. వెంటనే స్పందించిన కళాశాల విద్య కమిషనర్ పోలా భాస్కర్... తక్షణమే సంబంధిత అధ్యాపకులకు నియామక ఉత్తర్వులు ఇవ్వకపోతే ప్రిన్సిపాల్ బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరిస్తూ ఉత్తర్వులు జారీచేశారు.దీంతో శుక్రవారం రాత్రి బీటీ కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందికి ప్రిన్సిపాల్ ఆగమేఘాలపై నియామక ఉత్తర్వులు అందజేశారు. రెండేళ్లుగా నరకయాతన అనుభవిస్తున్న తమ సమస్యకు నారా లోకేష్‌ను కలిసిన 24గంటల్లో పరిష్కారం లభించడంతో బీటీ కళాశాల అధ్యాపకులు ఆనందంలో మునిగిపోయారు. తమ సమస్య పరిష్కరించిన మంత్రి లోకేష్‌కు వారు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు చెబుతున్నారు.

# విద్య, వైద్యానికి పెద్దపీట

- పేదలకు మెరుగైన వైద్యమే ప్రభుత్వ లక్ష్యం
- వైసీపీ ఉద్ధరించింది ఏమీ లేదు
- సాంఘిక సంక్షేమ మంత్రి డిఎస్బీవీ స్వామి



అమరావతి (చైతన్య రథం): విద్య, వైద్యం ఆరోగ్యానికి తమ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి అన్నారు. శనివారం ప్రకాశం జిల్లా పొదిలి ప్రాంతీయ వైద్యశాలను మంత్రి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆస్పత్రి గోడలపై మాజీ సీఎం జగన్ ఫోటోలు ఉండటంపై మంత్రి అగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ప్రభుత్వం మారినా ప్రభుత్వ భవనాలపై పాత ఫోటోలు ఉండటమేంటని అధికారులపై అగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం ఆస్పత్రి రికార్డులు పరిశీలించి, వైద్య సదుపాయాలపై రోగులను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో అన్ని రకాల వైద్యులున్నా వైద్యం చేయకుండా రోగులను బయట ఆసుపత్రులకు పంపిస్తున్నారని రోగులు, స్థానిక ప్రజలు మంత్రికి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజలను ఏదో ఉద్ధరించామంటూ గత ప్రభుత్వం గొప్పలు చెప్పుకోవడం తప్ప ప్రజలకు చేసిందేమీ లేదని, అందుకు ఈ ఆసుపత్రిలో పరిస్థితిలే నిదర్శనమన్నారు. ఆస్పత్రిలో రోగులకు సరిపడా పరికరాలు అందుబాటులో లేవన్నారు, రక్త నిల్వ కేంద్రం ఉన్నా రోగులకు ఉపయోగపడటం లేదన్నారు. త్వరలోనే ఆసుపత్రికి కావలసిన పరికరాలు అందుబాటులోకి తెస్తామని రక్త నిల్వ కేంద్రం కూడా ఏర్పాటు చేస్తామని మంత్రి అన్నారు. తమ ప్రభుత్వం విద్యా, వైద్య ఆరోగ్యానికి పెద్ద పీట వేస్తుందని, ప్రజలకు మెరుగైన వైద్యం అందించడమే తమ లక్ష్యమన్నారు. వైసీపీ హయాంలో మాదిరి ఉద్యోగులు నిర్లక్ష్యంగా ఉంటే సహించేది లేదని, ఉద్యోగులతో మా ప్రభుత్వం ఫ్రెండ్లీగా ఉంటుందని, ఉద్యోగులు కష్టపడి పనిచేసే ప్రభుత్వానికి మంచి పేరు రావాలని మంత్రి సూచించారు.



చైతన్యరథం

# అధికారంలోకి వచ్చేశామనే అలసత్వం వద్దు

## పార్టీ నేతలకు సీఎం చంద్రబాబు సూచన

- ప్రతిరోజూ ఇద్దరు మంత్రులు పార్టీ కేంద్ర కార్యాలయానికి రావాలి
- వినతుల స్వీకరణకు ప్రత్యేక వ్యవస్థ ఏర్పాటు చేయాలి
- సమర్థులకు, కష్టపడ్డవారికే నామినేటెడ్ పదవులు
- వైసీపీ హయాంలో నమోదైన అక్రమ కేసులపై ఆరా



అమరావతి(చైతన్యరథం): అధికారంలోకి వచ్చేశామనే అలసత్వాన్ని నేతలు వీడాలని సీఎం చంద్రబాబు సూచించారు. పార్టీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో ముఖ్యనేతలతో సీఎం చంద్రబాబు శనివారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ... అధికారంలోకి వచ్చేశాం అనే అలసత్వాన్ని నేతలు వీడాలన్నారు. మంత్రులు కూడా పార్టీ కార్యాలయానికి తరచూ రావటం సేవగా భావించాలన్నారు. ప్రతీ రోజూ ఇద్దరు మంత్రులైనా పార్టీ కార్యాలయానికి వచ్చి కార్యకర్తలకు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. మంత్రుల్ని పార్టీ కార్యాలయానికి తీసుకొచ్చే బాధ్యత జోనల్ ఇన్‌చార్జ్‌లు తీసుకోవాలని సీఎం తెలిపారు.

మంత్రులు బాధ్యత తీసుకోవాలి

ప్రజలు, కార్యకర్తల నుంచి వచ్చే వినతుల్ని స్వీకరించి వాటి పరిష్కరించేందుకు మంత్రులంతా బాధ్యత తీసుకోవాలని సూచించారు. కార్యకర్తలు, ప్రజల నుంచి వినతులు, విజ్ఞాపనలు స్వీకరణకు ఒక ప్రత్యేక వ్యవస్థ ఏర్పాటు చేయాలన్నారు. ఇందుకోసం ఓ ప్రత్యేక కమిటీ కూడా ఏర్పాటు చేస్తామని తెలిపారు. పార్టీ నేతలు ఎవ్వరూ వ్యక్తిగత దాడులకు, కక్షసాధింపులకు దిగొద్దని స్పష్టం చేశారు. వైసీపీ చేసిన తప్పులే మనం చేస్తే... వారికీ మనకూ తేడా ఉండదన్నారు. తప్పు చేసిన వారిని చట్టపరంగానే శిక్షిద్దామని చంద్రబాబు అన్నారు.

**చట్టపరంగానే తేలుద్దాం**

గత 5 ఏళ్లుగా పార్టీ కార్యకర్తలపై నమోదైన అక్రమ కేసులపై ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు ఆరా తీశారు. చట్టపరంగానే వారికి కేసుల నుంచి ఎలా విముక్తి కలిగించాలనే దానిపై ముఖ్యమంత్రి చర్చించారు. నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు తమ పరిధిలో నమోదైన అక్రమ కేసుల వివరాలను పంపాలని ఆదేశించారు. తెలుగుదేశం నేతలు, ఇళ్లు, కార్యాలయాలపై గతంలో వైసీపీ మూకలు దాడులకు దిగినప్పుడు కేసులు పెట్టినా సక్రమంగా వ్యవహరించని అధికారుల వివరాలు ఇవ్వాలన్నారు. చట్టపరంగానే వారి సంగతి తేలుద్దామని తెలిపారు.

సమర్థులందరికీ నామినేటెడ్ పదవులు దక్కుతాయని హామీ ఇచ్చారు. పార్టీ కోసం కష్టపడిన వారి గురించి ఐదు విధాలుగా సమాచార సేకరణ చేస్తున్నామన్నారు. నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు, జిల్లా అధ్యక్షులతో, పార్లమెంట్ కోఆర్డినేటర్, నియోజకవర్గ పరిశీలకుడితో పాటు ఐవీఆర్ఎస్ ద్వారానూ సమాచార సేకరణ చేస్తున్నామన్నారు. నివేదికలు త్వరగా పంపాలని ఆదేశించినట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, జోనల్ ఇన్‌ఛార్జులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇప్పటికైనా సిగ్గు తెచ్చుకోండి... లేందటే జనం తరిమికొడతారు

- నిజాయితీకి నిదర్శనం చంద్రబాబు... జగన్ తాచుపాము లాంటోడు
- వైసీపీ నాయకులపై టీడీపీ సీనియర్ నేత బుద్దా వెంకన్న మండిపాటు



విజయవాడ (చైతన్యరథం): నెల రోజుల్లోనే రాష్ట్రంలో పెనుమార్పులు తీసుకొచ్చిన వ్యక్తి నారా చంద్రబాబునాయుడు అని ఎన్నికల హామీల అమలుకే మొదటి ప్రాధాన్యతనిస్తూ ముందుకు దూసుకుపోతున్నారని టీడీపీ సీనియర్ నేత బుద్దా వెంకన్న వ్యాఖ్యానించారు. వైసీపీ పాలనలో చోటుచేసుకున్న అక్రమాలను ఎండగట్టేందుకు అధికారులతో సమీక్ష చేసి, శ్వేత పత్రాలు విడుదల చేస్తూ ముఖ్యమంత్రి ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారని అన్నారు. జగన్ ఐదేళ్లల్లో ఎప్పుడు అయినా అధికారులతో ఇలా మాట్లాడారా అని ప్రశ్నించారు. కమీషన్‌లు, కాంట్రాక్టులలో మామూళ్ల కోసం జగన్ మీటింగ్‌లు పెట్టారన్నారు. వైసీపీ నాయకుల్లారా ఇప్పటికైనా సిగ్గు తెచ్చుకోండి... లేదంటే జనం తరిమి కొడతారని బుద్దా వెంకన్న హెచ్చరించారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును ఉద్దేశించి వైసీపీ నేతలు చేసిన వ్యాఖ్యలపై వెంకన్న తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం విజయవాడలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... చంద్రబాబు నిజాయితీకి మారుపేరు అని, జగన్ తాచుపాము లాంటి వాడని దుయ్యబట్టారు. మాజీ మంత్రులు పేర్ని నాని, గుడివాడ అమర్నాథ్‌లు మతిభ్రమించి మాట్లాడుతున్నారన్నారు. మచిలీపట్నంలో అత్యధిక మెజారిటీతో నిన్ను, నీ కుమారుడిని ఓడించారు. ప్రజలు ఛీ కొట్టిన వీళ్లు చంద్రబాబుపై విమర్శలు చేస్తున్నారు అంటూ ధ్వజమెత్తారు. పేర్ని నాని తన కపట మాటలు మానుకుని బుద్ధి తెచ్చుకోవాలని, గుడివాడ అమర్నాథ్ సాక్షి పత్రికలో వచ్చినవే చెబుతున్నాడని అన్నారు. వైసీపీలో జగన్ నుంచి కిందిస్థాయి వరకు అందరు కూడా పదవీ కాంక్షతో బతుకుతున్నారన్నారు. బీపీసీఎల్ నేడు చంద్రబాబుపై నమ్మకంతో ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చిందన్నారు. జగన్‌ను చూసి పారిశ్రామికవేత్తలు భయంతో వెళ్లిపోయారని వైసీపీ ఐదేళ్ల పాలనలో పారిశ్రామికవేత్తలు ఏపీ అంటేనే భయపడిపోయారని అన్నారు. వైసీపీ నాయకులు కియా, అమర్ రాజా, జాకీ పరిశ్రమల ఏర్పాటుకు వాటాలు అడగలేదా? అని ప్రశ్నించారు. వైసీపీ వేధింపులతోనే అనేక కంపెనీలు నేడు రాష్ట్రం విడిచి వెళ్లిపోయాయని అన్నారు. గుడివాడ అమర్నాథ్, పేర్ని నానిలకు మైండ్ పోయిందని, పవన్ కళ్యాణ్‌పై నోరు పారేసుకుని మీ కులం వాళ్లతో ఛీ కొట్టించుకున్నారని అన్నారు. "మా సీఎం సంయమనం పాటించాలని మమ్మలను ఆపారు. మీరు ఇంకోసారి అబద్దాలు ప్రచారం చేస్తే తగిన బుద్ధి చెబితాం. చంద్రబాబు హామీ ఇచ్చిన విధంగా సూపర్ సిక్స్ అమలు చేస్తారు. నెల రోజుల్లో అన్నీ అయిపోవడం సాధ్యమా? మీ జగన్ ఇదే నెల రోజుల్లో పదవులు పంచుకునే పనిలో ఉన్నాడు. చంద్రబాబు ఢిల్లీవెళ్లి నిధుల కోసం కృషి చేస్తున్నారు. మీరు చేసిన అప్పులు, తప్పులు సరి చేయడానికి చంద్రబాబు కష్ట పడుతున్నారు. చంద్రబాబు సంపద సృష్టిస్తారు.. రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తారు. 74 యేళ్ల వయసులో 24 ఏళ్ల కుర్రాడిలా చంద్రబాబు పరుగులు పెడుతున్నారు. ముసలి వాడు అంటున్న మీరు ముందు మీ జగన్ ఎప్పుడు బయటకి వచ్చాడో చెప్పండి. నిజమైన ముసలి వాడు, చేవ, సత్తువ లేని వ్యక్తి జగన్. మీ పార్టీలో నాయకులు మైండ్ పోయి నోటికొచ్చిన విధంగా అబద్దాలు ప్రచారం చేస్తున్నారు. సోషల్ మీడియా అడ్డం పెట్టుకుని వాగితే ... రోడ్ల మీద తిరగలేరు. మీ రాక్షస పాలన తట్టుకోలేకే మళ్లీ చంద్రబాబు కావాలని ప్రజలు గెలిపించారు. నెల రోజులకే గుండెలు బాదుకుంటే ఎలా?... త్వరలోనే సుపరిపాలన ఎలా ఉంటుందో చంద్రబాబు చేతల్లో చూపిస్తారు" అంటూ బుద్దా వెంకన్న నిప్పులు చెరిగారు.

## దుర్గమ్మను దర్శించుకున్న కొత్త సీపీ

అమరావతి: విజయవాడ నగర పోలీసు కమిషనర్‌గా నియమితులైన రాజశేఖర్ బాబు శనివారం ఇంద్రకీలాద్రిపై ఉన్న దుర్గమ్మను దర్శించుకున్నారు. ఆలయానికి విచ్చేసిన కమిషనర్‌కు ఈవో రామారావు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. వేద ఆశీర్వచనం అనంతరం అమ్మవారి తీర్థ ప్రసాదాలను కమిషనర్‌కు అందజేశారు. దుర్గమ్మను దర్శించుకోవటం ఆనందకరమని, ఎన్టీఆర్ జిల్లా కమిషనర్‌గా తన బాధ్యతలను సమర్థవంతగా నెరవేరుస్తానని ఈ సందర్భంగా రాజశేఖర్ బాబు అన్నారు.

## ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా చంద్రబాబు పాలన

### నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



నందిగామ: ప్రజా సంకల్పంతోనే ఎన్డీయే కూటమి ఘన విజయం సాధించిందని ఎన్టీఆర్ జిల్లా నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అన్నారు. శనివారం నియోజకవర్గ బీజేపీ కార్యవర్గ విస్తృతస్థాయి సమావేశం బాబు జగ్జీవన్‌రామ్ కళ్యాణ మండపంలో నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఆమె పాల్గొని ప్రసంగించారు. ఏపీ అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికలలో ప్రజలు ఇచ్చిన ఏకపక్ష తీర్పు సువర్ణాక్షరాలతో లిఖించదగిందన్నారు. ప్రజల ఆశలకు, ఆకాంక్షలకు అనుగుణంగా చంద్రబాబు పాలన సాగిస్తున్నారని, రాష్ట్ర పునర్నిర్మాణానికి కట్టుబడి ఉన్నారని తెలిపారు. అహంకారంతో ఏదంటే అది చేస్తానంటే ప్రజలు క్షమించరనే విషయాన్ని ఈ ఎన్నికలు నిరూపించాయని అన్నారు. ప్రజలు తమకు కట్టబెట్టింది అధికారం కాదని, బాధ్యతని, నియోజకవర్గాన్ని బాగు చేసుకోవాలనే తపనతో పొరుగు రాష్ట్రాలతోపాటు, విదేశాల నుంచి కూడా వచ్చి ఓటు వేశారన్నారు. నియోజక వర్గంలో జరిగే అన్ని సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల్లో సమానత్వంతో ముందుకు వెళతా మని తెలిపారు. ఈ సమావేశంలో నియోజకవర్గ బీజేపీ నేతలు సీహెచ్. శ్రీనివాసరావు, తొర్లికొండ సీతారామయ్య, సున్నారెడ్డి దయాకర్ రెడ్డి, అట్లూరి శ్రీరామ్, మాదాల రమేష్, చిరుమామిళ్ల శ్రీనివాసరావు, కొత్త సాంబశివరావు, పోరండి నరసింహారావు, జి.శివకృష్ణా రెడ్డి, శర్మ, రావూరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.





"ధర్మ రక్షణకు విశ్వాసపూర్వక ధార్మిక సంస్థలు ఉండటం మన అదృష్టం. హరేకృష్ణ సంస్థ దైవసేవతోపాటు మానవసేవను సమానంగా చేస్తోంది. ఆధ్యాత్మికత ద్వారా వచ్చే మానసిక ఆనందం లేకపోతే ముందుకు వెళ్లలేం. దైవత్వాన్ని అందరిలోనూ పెంపొందించడానికి అక్షయపాత్ర అంతర్జాతీయ అధ్యక్షుడు మధు పండిట్ కృషి చేస్తున్నారు. 50మంది ఐఐటీ పట్టభద్రులు సేవా కార్యక్రమాల్లో పాల్గొంటూ వుండటం అభినందనీయం. వేంకటేశ్వరస్వామి దయవల్లనే బాంబు పేలుళ్ల నుంచి బయటపడ్డాను. ప్రపంచానికి సేవలందించే అవకాశం ఇవ్వడం కోసమే నాకు ఏడుకొండల వాడు ప్రాణభిక్ష పెట్టాడు"











చైతన్యరథం

# ‘తల్లికి వందనం’పై రోతరాతలు!

## వైసీపీ, నీలి మీడియాపై భగ్గుమన్న మంత్రి నిమ్మల

- అబద్ధపు ప్రచారాలపై ప్రెస్ కౌన్సిల్‌కు ఫిర్యాదు చేస్తాం
- విధి విధానాలు రూపొందించక ముందే విషపు రాతలా
- పథకానికి మంగళమంటూ ప్రచారం.. దుర్మార్గం
- మాటిచ్చినట్లే ఇంటింటికీ పెంచిన పింఛన్లు అందించాం
- అమ్మఒడికి కోతపెట్టి తల్లులను మోసం చేసింది జగనే..
- ఉచిత ఇసుకపై అసత్యాలను ప్రజలే తిప్పికొడుతున్నారు
- ఇంకా బుద్ధిరాకుంటే.. వైసీపీని భూస్థాపితం చేస్తారు
- సాక్షిని మీడియాలో భాగంగా చూడాల్సిన అవసరం లేదు
- సాక్షిని చదివినా, ఛానల్ చూసినా అనారోగ్యహేతువు.



అమరావతి (చైతన్యరథం): వైసీపీ, దాని విషపత్రిక సాక్షి.. ఇప్పటికైనా అసత్య ప్రచారం, తప్పుడు రాతలు మానుకోకుంటే జగన్ రెడ్డి పార్టీకి భవిష్యత్‌లో సింగిల్ డిజిట్ కూడా రాదని నీటిపారుదల మంత్రి నిమ్మల రామానాయుడు తీవ్రంగా హెచ్చరించారు. మంగళగిరి టీడీపీ జాతీయ ప్రధాన కార్యాలయంలో శనివారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. విధి విధానాలు రూపొందించకముందే తల్లికి వందనంపై విష ప్రచారం చేయడం సిగ్గుచేటన్నారు. మాట ఇచ్చి మాట తప్పి మడమ తిప్పే వ్యక్తి జగన్‌రెడ్డేనని దుయ్యబట్టారు. ఇచ్చిన మాట కూటమి ప్రభుత్వం నిలబెట్టుకుంటుందన్నారు. ప్రతిబిడ్డకు తల్లికి వందనం వర్తింపచేస్తామన్నారు.

### రాష్ట్రాన్ని నాశనం చేసింది చాలదా..?

‘అబద్ధాలు,అసత్యాలతో అధికారంలోకి వచ్చి రాష్ట్రాన్ని సర్వ నాశనం చేశారు. అబద్ధాలకు, అసత్యాలకు పేటెంట్‌గా వైసీపీ మారింది. ప్రజలిచ్చిన గుణపాఠంతో బుద్ధి తెచ్చుకోకుండా అదే అబద్ధాలతో విష ప్రచారం చేస్తోంది. ప్రజలు నడ్డి విరిచినా వైసీపీ, సాక్షిలు అబద్ధాల ప్రచారం మానకపోవడం దురదృష్టకరం. అధికారంలోకి వచ్చిన 30రోజుల్లో ఇచ్చిన హామీలను నిలబెట్టుకుంటూ ఒక్కొక్క పథకం అమలు చేస్తుంటే.. ప్రజల నుండి పెద్దఎత్తున ఎన్డీఏ ప్రభుత్వానికి వస్తున్న స్పందనను చూసి ఓర్వలేక వైసీపీ విష ప్రచారం చేస్తోంది. విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అని తెచ్చుకున్న విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటు పరమవుతుందని.. చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌లు దానికి అంగీకరించారని వక్రభాష్యాలు చెబుతూ.. అబద్ధాలు వండి వార్చింది. కేంద్ర మంత్రి ప్రకటనలో వైసీపీ దుర్మార్గం బయటపడింది.

### పింఛనుపైనా అవే రోతరాతలు

రూ.7000 పింఛన్ ఇస్తామని కూటమి చెబితే.. వైసీపీ నేతలు ఉన్న పింఛన్‌కు ఎసరు పెడతారని తప్పుడు రాతలు రాశారు. ఎన్డీఏ ప్రభుత్వం వస్తే ఇంటింటికి పింఛన్ రాదని నీలిమీడియా విషప్రచారం సాగించింది. చంద్రబాబు మాట ఇచ్చినట్లే రూ.7000 పింఛన్‌ను ఇంటింటికి ఇచ్చి మాటనిలబెట్టుకున్నారు.ఉచిత ఇసుకపై తప్పుడు ప్రచారం మొదలెట్టారు. తప్పుడు రాతలు రాశారు. సాక్షి తప్పుడు రాతలను ఖండించి నేడు ప్రజలే నిజం చెబుతున్నారు. ఎగుమతి ఛార్జీలు, బాట చార్జీలు మత్రమే పెట్టుకుని ఉచితంగా ఇసుకను తెచ్చుకుంటున్నామని ప్రజలే అంటున్నారు. ఇప్పుడు -తల్లికి వందనం మీద ఎటువంటి విధివిధానాలు రూపొందించకముందే గగ్గోలు పెడుతూ విషం కక్కుతోంది. అందరికి అమ్మఒడి అని చెప్పి అమ్మలను, పిల్లలను మోసం చేసింది వైసీపీనే. 2019 మే నెలలో వైసీపీ అధికారం చేపట్టాక.. అమ్మఒడిని ఎప్పుడు అమ లు చేశారు? 2020వరకు కూడా అమ్మఒడిని అమలు చేయని వైసీపీకి కూటమిని ప్రశ్నించే నైతిక హక్కు లేదు.

### నైతికంగా దిగజారిన వాళ్లే.. విమర్శిస్తారా?

అమ్మఒడి కింద రూ.15వేలు అందరకీ ఇస్తామని నమ్మించి.. అందులో కోతలు పెట్టిమోసం చేసిన వైసీపీకి ‘తల్లికి వందనం’ గురించి మాట్లాడే అర్హత ఎక్కడిది? వైసీపీ మాదిరిగా కూటమి ప్రభుత్వంలో ఎగ్గొట్టడాలు ఉండవు.ఎంతమంది పిల్లలుంటే అంతమందికి ఇస్తాం. ఇచ్చిన మాట ప్రకారం బకాయిలతో రూ.7000 పింఛన్ ఇచ్చిన ప్రభుత్వం మాది. దివ్యాంగుల పింఛన్‌ను అన్న మాట ప్రకారం ఆరు వేలకు పెంచాం. జగన్‌రెడ్డి డిఎస్సీ, మెగా డిఎస్సీ అని ఐదేళ్లు ఆశలుపెట్టి నిరుద్యోగులను మోసం దేశారు. అన్న మాట ప్రకారం అధికారంలోకి వచ్చిన వెంటనే 16 వేల పోస్టులతో మెగా డీఎస్సీ ప్రకటించిన కూటమి ప్రభుత్వం గురించి మాట్లాడే నైతిక హక్కు వాళ్లకెక్కడిది?

### దెయ్యాలు వేదాలు వల్లించినట్టు..

వైసీపీ నీతిసూత్రాలు.. దెయ్యాలు వేదాలు వల్లించినట్టుంది. అధికారంలో ఉండి ప్రభుత్వ ఆస్తులను కొల్లగొట్టిన వైసీపీ, మరోసారి అధికారంలోకి వస్తే ప్రైవేట్ ఆస్తులను కొల్లగొట్టాలనే దుర్మార్గపు ఆలోచనతో ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ తెచ్చింది. ప్రజల ఆస్తులకు రక్షణ కల్పిస్తామని మాటిచ్చి.. అన్నమాట ప్రకారం ఆ చట్టాన్ని రద్దు చేశాం. ఐదేళ్లు అధికారంలో ఉండి రూ.40 వేల కోట్ల ఇసుకను బొక్కిన పార్టీ వైసీపీ. పైగా 40లక్షల మంది నిర్మాణ కార్మికుల పొట్టగొట్టింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఉచితంగా ఇసుక ఇస్తామని చెప్పాం. ఇచ్చినమాట నిలబెట్టుకున్నాం. పనుల కోసం పల్లెల నుండి పట్టణాలకు వచ్చే పేద బడుగు బలహీన వర్గాల కడుపు నింపడానికి పెట్టిన అన్న క్యాంటీన్లను రద్దుచేసింది వైసీపీ. రూ.15కే రోజంతా ఆకలి తీర్చేలా ఇచ్చిన మాటకు కట్టుబడి ఆగస్టు 15 నుండి రాష్ట్రంలో 183అన్న క్యాంటీన్లు పునరుద్ధరిస్తున్నాం. వైసీపీ రాష్ట్రంపై రూ.14లక్షల కోట్లు అప్పు పెట్టినప్పటికీ, ఖజానా మొత్తం ఊడ్చేసి ఖాళీగా ఉంచినప్పటికీ.. కలెక్టర్ ఆఫీసుల దగ్గర నుండి విలువలైన భూములన్నీ తాకట్టు పెట్టినప్పటికీ.. ఇచ్చిన హామీలు ఒక్కొక్కటి నెరవేరుస్తోన్న కూటమి పేరు తలచుకునే అర్హత కూడా వాళ్లకు లేదు.

### అక్కసుతోనే విష ప్రచారాలు..

చంద్రబాబు, పవన్‌కళ్యాణ్‌లు రాష్ట్రం కోసం అహర్నిశలు కష్టపడి పనిచేస్తుంటే ఓర్వలేక విష ప్రచారం చేస్తున్నారు. గత ఐదేళ్లు మీ మోసం, దగాకు గతంలో వచ్చిన మూడంకెలలో ఒక అంకెను ప్రజలు లేపేశారు. ఇంకా అదే అసత్యాలు అబద్ధాలతో ముందుకెళ్తే ప్రజలు సింగిల్ డిజిట్ కూడా ఇవ్వరు. ఓటమి నుంచి ఇప్పటికైనా పాఠాలు నేర్చుకుని ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి మెరుగైన సూచనాలు ఇవ్వాలి. ఇలాంటి అసత్య, అబద్ధపు ప్రచారాలు సాగిస్తే చరిత్రహీనులుగా మిగిలిపోవడం ఖాయం. జగన్ ఇప్పటికే రాజకీయాలకు అనర్హుడని ప్రజలు ఒక నిర్ణయానికి వచ్చారు. మారకపోతే.. జగన్‌ను ప్రజలే రాజకీయాలకు దూరం చేస్తారు.

### వైసీపీ మాదిరి కోతలు, రద్దులుండవు

వైసీపీ మాదిరి కూటమి ప్రభుత్వంలో కోతలు, రద్దు లుండవు. రోత రాతలకు తెగబడతున్న సాక్షిని మీడి యాలో భాగంగా చూడాల్సిన అవసరంలేదు. సాక్షి పత్రిక చదివినా.. ఛానల్ చూసినా అనారోగ్య హేతువు. జగన్‌రెడ్డి ఓడిపోతే చంద్రబాబు బూట్లు తుడుస్తానని ఒక మంత్రి అంటే, జగన్‌రెడ్డి ఓడిపోతే మీసం గొరి గించుకుంటానని మరోక మంత్రి అన్నాడు. ఇంకో మంత్రి రాజకీయాలకు శాశ్వతంగా దూరంగా ఉంటానని ప్రకటించారు. సవాళ్లను గాలికొదిలేసి మీడియా ముందుకొచ్చి అసత్యాలు అబద్ధాలు చెబుతున్న వైసీపీ నైజం ప్రజలకు తెలీంది కాదు.అవినీతికి పుట్టిన సాక్షితో విష ప్రచారం చేసి వైసీపీ సాధించగలిగేది ఏమీ ఉండదు. తప్పుడు రాతలు, అసత్య ప్రచారం చేయకుండా సాక్షిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటాం. మా ప్రభు త్వంలా హెరాస్‌మెంట్లు ఉండవు. తప్పుచేస్తే పనిష్ మెంట్లే. వైసీపీ నేతలను, వైసీపీ తోక పత్రికను శాశ్వ తంగా దూరంపెట్టకుంటే ప్రజాస్వామ్యానికే ముప్పు అని మంత్రి నిమ్మల రామానాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు.

## నిందితులను కస్టడీలోకి తీసుకుని విచారించాలి

- హోంమంత్రి, డీజీపీకి ఎమ్మెల్యే రఘురామ వినతి



అమరావతి: పార్లమెంటు సభ్యుడిని కిడ్నాప్ చేసిన తరహాలో అరెస్ట్ చేసి, కస్టడీలో హింసించి చంపాలని చూసిన వారిని కఠినంగా శిక్షించాలని రాష్ట్ర డీజీపీ, హోం మంత్రిని ఉండి టీడీపీ ఎమ్మెల్యే రఘురామ కృష్ణ రాజు కోరారు. నిందితులను వెంటనే అరెస్టు చేసి కస్టడీలో విచారించాలన్నారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. తన వద్ద ఉన్న ఆధారాలన్నీ కేసు విచారణ అధికారికి అందజేస్తానన్నారు. ప్రాథమిక విచారణ పూర్తయ్యే వరకు నిందితులను బయటకు వదలొద్దు. సాక్షులకు ప్రభుత్వం రక్షణ కల్పించాలి. అప్పటి వైద్యులపై ఒత్తిడి చేయకుండా పోలీసులు నిఘా పెట్టాలి. హైకోర్టు జడ్జి సమక్షంలోనే మిలిటరీ ఆసుపత్రి వైద్యులు నివేదిక సిద్ధం చేశారు. కస్టడీలో హింసించడం వల్లే వేలు విరిగిందని, రక్తస్రావమైందని నివేదికలో ఉంది. ఆధారాలు ఉంటే ఎప్పుడైనా ఎఫ్ఐ ఆర్ నమోదు చేయవచ్చు. దీనికి నిర్దేశిత సమయం అంటూ ఏమీ ఉండదు. కస్టడీలో నన్ను కొట్టిన వారిని గుర్తు పట్ట లేదని గతంలో చెప్పిన మాట నిజమే. కొట్టేందుకు కుట్ర పన్నింది మాత్రం జగన్, సీతారామాంజనేయులు, సునీల్ కుమార్ అనేది స్పష్టంగా తెలుస్తోంది. కేసు నుంచి ప్రజల దృష్టి మళ్లించేందుకు బీపీ ఎస్ సునీల్ కుమార్ ప్రయత్నిస్తున్నారు. అప్పటి ఆసుపత్రి సూపరింటెండెంట్ వైద్య పరీక్షల నివేదికను తారుమారు చేశారని రఘురామ వివరించారు. రఘురామ కృష్ణ రాజు ఫిర్యాదు మేరకు... రాష్ట్ర మాజీ ముఖ్య మంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, ఆయన హయాంలో సీఐడీ విభాగాధిపతిగా పనిచేసిన పీవీ సునీల్‌కుమార్, నిఘా విభాగాధిపతిగా వ్యవహరించిన పీఎస్ఆర్ ఆంజనేయులు సహా మరికొందరిపై గుంటూరు పోలీసులు హత్యాయత్నం కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే.

## మార్కాపురం ఎమ్మెల్యేను పరామర్శించిన మంత్రి డోలా

మార్కాపురం: రోడ్డు ప్రమాదంలో గాయపడి ఇటీవల కాలికి శస్త్ర చికిత్స చేయించుకున్న మార్కాపురం టీడీపీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డిని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి పరామర్శించారు. శనివారం నాడు మంత్రి మార్కాపురంలోని ఎమ్మెల్యే నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఈసందర్భంగా నారాయణరెడ్డి ఆరోగ్య పరిస్థితిని మంత్రి అడిగి తెలుసుకున్నారు.మార్కాపురం నియోజకవర్గ అభివృద్ధికి అన్ని విధాల సహకరిస్తామని, త్వరగా కోలుకొని అసెంబ్లీకి రావాలని ఆకాంక్షిస్తున్నట్టు మంత్రి తెలిపారు. ఎమ్మెల్యేను పరామర్శించిన వారిలో మంత్రితోపాటు గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి, యర్రగొండపాలెం టీడీపీ ఇన్‌ఛార్జి గూడూరి ఎరిక్షన్ బాబు, తదితరులు ఉన్నారు.





చైతన్యరథం

# విస్తారంగా ప్రకృతి సాగు!



- 60 లక్షలమందితో వ్యవసాయానికి చర్యలు
- ప్రకృతి వ్యవసాయానికి ఇతోధిక ప్రోత్సాహం
- వ్యవసాయ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

అమరావతి (చైతన్య రథం): ఆంధ్రప్రదేశ్ ప్రజా భాగస్వామ్య ప్రకృతి వ్యవసాయాన్ని మరింత విస్తరిస్తామని రాష్ట్ర వ్యవసాయ, సహకార శాఖామంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు వెల్లడించారు. రానున్న రోజుల్లో రాష్ట్రంలోని 60 లక్షల మంది రైతులకు ఈ విధానాన్ని చేరువ చేయాలనే సంకల్పంతో అడుగులేస్తున్నామన్నారు. అలాగే దేశంలోని వివిధ రాష్ట్రాలు, ఇతర దేశాలు కూడా స్ఫూర్తి పొందాలనే లక్ష్యంతో ముందుకెళ్తున్నట్లు మంత్రి వివరించారు. ఆంధ్రప్రదేశ్ ప్రజా భాగస్వామ్య ప్రకృతి వ్యవసాయం (ఏపీసీఎన్ఎఫ్)కు 'గుల్బెంకియన్ ప్రైజ్ ఫర్ హ్యూమానిటీ" అవార్డు రావడం ఆనందంగా ఉందంటూ, దాని ప్రతినిధులు, రాష్ట్రంలో ప్రకృతి వ్యవసాయం చేస్తున్న రైతులకు శుభాకాంక్షలు తెలిపారు. దేశంలోనే ప్రప్రథమంగా రాష్ట్రానికి ఈ అవార్డు రావడం గర్వకారణమన్నారు. ఏపీసీఎన్ఎఫ్ కృషి, ప్రతిష్టాత్మక అవార్డుకు ఎంపిక చేసిన పోర్చుగల్‌కు చెందిన "కలుస్ట్ గుల్బెంకియన్ ఫౌండేషన్" జ్యూరీ, జర్మనీ మాజీ ఫెడరల్ చాన్సలర్ ఏంజెలా మెర్కెల్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రైతుల సంక్షేమంతో పాటు క్లయిమేట్ ఎమర్జెన్సీని దృష్టిలో పెట్టుకుని 2016 లో ఏపీసీఎన్ఎఫ్ ద్వారా ఆరంభించిన సరికొత్త ప్రకృతి వ్యవసాయ విధానం గ్లోబల్‌స్థాయి గుర్తింపు రావడం చెప్పుకోదగ్గ విషయమని ప్రస్తావించారు. ఏపీసీఎన్ఎఫ్ తరఫున ప్రకృతి వ్యవసాయ విధానాన్ని అనుసరిస్తున్న 10లక్షల మంది రైతుల ప్రతినిధిగా నాగేంద్రమ్మ అవార్డు అందుకోవడం మహిళా సాధికారతకు నిదర్శనంగా అభివర్ణించారు.

ప్రపంచ పరిజ్ఞానాన్ని, ఆధునిక సైన్స్ మేలు కలయికగా మహిళా సంఘాలు, రైతు శిక్షకులు, ప్రభుత్వ సంస్థల సహకారంతో ప్రకృతి వ్యవసాయాన్ని రాష్ట్ర ప్రభుత్వం రైతుల వద్దకు తీసుకువెళ్తోందన్నారు. రైతులకు మెరుగైన జీవనోపాధి కల్పించడంతోపాటు, సమాజానికి ఆరోగ్యకర పౌష్టికాహారం అందించడం మరియు భూమి ఆరోగ్యం మెరుగుపర్చడంలో ఏపీసీఎన్ఎఫ్ అనుసరిస్తోన్న విధానం ప్రత్యేకత సంతరించుకొందని మంత్రి అచ్చెన్న వివరించారు. దక్షిణ భూభాగంలోని అనేక దేశాలనుంచి ప్రకృతి వ్యవసాయం అమలుకు మంచి డిమాండ్ వస్తోందని, ఆయా దేశాలలో ప్రకృతి వ్యవసాయ పరివర్తనా క్రమంలో రాష్ట్రం నుంచి మద్దతు అందించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. బయటి దేశాల నుంచి వస్తున్న డిమాండ్‌ను మరియు భూమి పరిరక్షణను దృష్టిలో ఉంచుకొని మావంతు బాధ్యతగా ఈ అవార్డు కింద ప్రకటించిన 3,30,000 యూరోలను (రూ.3కోట్లు) ఏపీసీఎన్ఎఫ్ గ్లోబల్ స్థాయిలో పకృతి వ్యవసాయ విస్తరణకు వినియోగిస్తామన్నారు. ఈ అవార్డు ఇతర దేశాలలో ఏపీసీఎన్ఎఫ్ కార్యక్రమాల విస్తరణకు దోహద పడుతుందన్న ఆశాభావం వ్యక్తం చేశారు. రైతులు తాము సంపాదించిన నైపుణ్యాన్ని ఇతర దేశాల్లోని రైతులతో పంచుకొని ప్రకృతి వ్యవసాయ విస్తరణకు కృషి చేయగలరన్న ఆశాభావం వ్యక్తం చేశారు. అలాగే, ప్రభుత్వ మరియు ప్రజా సంఘాల భాగస్వామ్యంతో వాతావరణ సమతుల్యత, సరైన ఆహార వ్యవస్థల కోసం అట్టడుగు వర్గాలకు చెందిన రైతుల నాయకత్వంలో గ్లోబల్‌స్థాయిలో జరుగుతున్న ఉద్యమాలు వేగవంతానికి ఈ గుర్తింపు ఊతమిస్తుందన్నారు. గ్లోబల్‌స్థాయి ప్రభుత్వ, దాతృత్వ సంస్థలు చేతులు కలిపి బృహత్తర కార్యక్రమానికి సహకారం అందించాలని ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్న కోరారు.

2024 -25 ప్రణాళికను వివరిస్తూ.. 13 లక్షల మంది రైతులచే 6.64 లక్షల హెక్టార్లలో ప్రకృతి వ్యవసాయం చేయిస్తామన్నారు. అందులో 80శాతం రైతులు రుతుపవనానికి ముందు పొడి విత్తనాలు (పీఎండీఎస్) చల్లే విధానం అనుసరించేలా చేస్తామన్నారు. 4లక్షల మంది రైతులు ఎలాంటి రసాయనాలు వాడకుండా విత్తన దశ నుంచి విత్తు దశవరకు పూర్తిస్థాయిలో 1.84 లక్షల హెక్టార్ల విస్తీర్ణంలో ప్రకృతి వ్యవసాయ పద్ధతి అనుసరించేలా చేస్తామన్నారు. నిరుపేద రైతుకూలీ కుటుంబాలచే 5.10 లక్షల పెరటి తోటలను పెంచడం, అందులో 1.09 లక్షల పెరటి తోటలు ఏడాది పొడవునా ఉండేలా చేయడం. 3.18 లక్షలమంది రైతులకు ప్రకృతి వ్యవసాయ అభ్యాసకులుగా సర్టిఫికెట్లు జారీ చేయడం ప్రభుత్వ ప్రణాళికగా వివరించారు.

## పశుపోషణకు ప్రోత్సాహం

- షెడ్ల నిర్మాణానికి త్వరలో రాయితీ పథకం
- పశు సంవర్ధక మంత్రి కింజరాపు వెల్లడి

అమరావతి (చైతన్య రథం): వ్యవసాయ అనుబంధ కార్యకలాపాల ప్రోత్సాహం, గ్రామీణ పేదల జీవనోపాధి మెరుగుకు ఎన్డీయే ప్రభుత్వం ప్రత్యేకంగా కృషి చేస్తోందని రాష్ట్ర పశుసంవర్ధక మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు వెల్లడించారు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం, ఆంధ్రప్రదేశ్ పశుసంవర్ధక శాఖ నిర్వహణలో గ్రామీణ ప్రాంతాల్లోని పశువుల పెంపకందారులను ప్రోత్సహించడానికి పశువులు/ గొర్రెలు/ మేకలు/ కోళ్ల షెల్టర్ల నిర్మాణంపై రాష్ట్రవ్యాప్తంగా అర్హులందరికీ రాయితీ పథకం అమలు చేస్తామని మంత్రి స్పష్టం చేశారు. అర్హులైన పశు పోషకులకు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పశువుల షెడ్లకు 90శాతం రాయితీపై గరిష్ఠంగా యూనిట్ రూ. 2.3లక్షల వరకు అందిస్తామన్నారు. గొర్రెలు, మేకల షెడ్లకు 70శాతం రాయితీపై గరిష్ఠంగా యూనిట్ రూ. 2.3లక్షల వరకు అందిస్తామన్నారు. అలాగే కోళ్ల పెంపకం షెడ్లకు 70శాతం రాయితీపై గరిష్ఠంగా యూనిట్ రూ. 1.32లక్షల వరకు లభిస్తుందన్నారు. త్వరలో అన్ని జిల్లాల్లో పథకం అమలు జరుతుందని మంత్రి అచ్చెన్నాయుడు వెల్లడించారు.

## సాదాసీదాగా స్పీకర్ అయ్యన్న భోజనం



విశాఖపట్నం: స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు విశాఖపట్నంలోని ఒక హెూటల్‌లో శనివారం సామాన్య ప్రజలతో కలిసి భోజనం చేశారు. అందరికీ అందుబాటులో ప్రజలతో కలిసిపోవాలనే తత్వం అయ్యన్నది. సెక్యూరిటీగా గన్‌మెన్ కూడా లేని మొట్టమొద టి స్పీకర్ ఆయనే. తన హెూదాను పక్కనపెట్టి సాదాసీదాగా అందరితో కలిసి భోజనం చేయడం ఆయన నిరాడంబరతకు నిదర్శనమని ప్రశంసిస్తున్నారు.

## సీఎం చంద్రబాబును కలిసిన సీపీ

అమరావతి: ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఎస్వీ రాజశేఖరబాబు శనివారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. అంతకుముందు విజయవాడలోని పోలీస్ కమీషనర్ కార్యాలయంలో ఆయన ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు.

## ముడసర్లోవ పార్కు వద్ద పర్యావరణానికి హాని కలిగించే నిర్మాణాలు వద్దు

**- జీవీఎంసీ అధికారులకు ఉప ముఖ్యమంత్రి పవన్ ఆదేశం**



అమరావతి: విశాఖపట్నంలోని ముడసర్లోవ పార్క్ పరిసరాల్లో పర్యావరణానికి హాని కలిగించే ఎలాంటి చర్యలూ చేపట్టవద్దని జీవీఎంసీ (మహా విశాఖ నగరపాలక సంస్థ) అధికారులకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, అటవీ,పర్యావరణశాఖ మంత్రి పవన్ కళ్యాణ్ దిశానిర్దేశం చేశారు. ముడసర్లోవ పార్కులో జీవీఎంసీ కట్టడాలు చేపడితే పర్యావరణ విధ్వంసానికి దారి తీస్తుందంటూ విశ్రాంత ఐఏఎస్ అధికారి, పర్యావరణవేత్త ఈఏఎస్ శర్మ రాసిన రాసిన లేఖపై పవన్ కళ్యాణ్ స్పందించారు. నిత్యం వందలాది మంది ప్రజల సందర్శించే ముడసర్లోవ పార్కు 105 రకాల పక్షులకు ఆవాస ప్రాంతమని, ఆ పార్కులో భవనాల నిర్మాణానికి జీవీఎంసీ సిద్ధం అవుతోందని వచ్చిన వార్తలను ఉటంకిస్తూ.. ముడసర్లోవ పార్కును పరిరక్షించాలని ఈఏఎస్ శర్మ కోరారు. ఈ విషయమై తక్షణం స్పందించిన పవన్ కళ్యాణ్ జీవీఎంసీ అధికారుల వివరణ కోరారు. జీవీఎంసీ అధికారులు అలాంటి ప్రతిపాదనలు ఏమీ లేవని తెలియచేశారు.

## భారీగా ఐపీఎస్‌ల బదిలీలు

- పలు జిల్లాలకు కొత్త ఎస్పీలు
- 9 మందికి పోస్టింగ్ లేదు

అమరావతి: రాష్ట్రంలో భారీగా ఐపీఎస్ అధికారులు బదిలీ అయ్యారు. రాష్ట్ర వ్యాప్తంగా 37 మంది ఐపీఎస్ అధికారులను బదిలీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరభ్ కుమార్ ప్రసాద్ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. తొమ్మిది మంది అధికారులకు పోస్టింగ్ ఇవ్వలేదు. డీజీపీ ఆఫీసులో రిపోర్టు చేయాలని కే రఘువీరారెడ్డి, సిద్దార్థ్ కౌశల్, ఎస్.శ్రీధర్, గరుడ్ సుమిత్ సునీల్, పి.జగదీష్, ఎం.సత్తిబాబు (నాన్ క్యాడర్),జీఆర్ రాధిక, మేరీ ప్రశాంతి, ఆరిఫ్ హాఫీజ్‌ను ప్రభుత్వం ఆదేశించింది.

**ఎస్పీలుగా కొత్త పోస్టింగ్‌లు:**

శ్రీకాకుళం జిల్లా-కేవీ మహేశ్వరరెడ్డి, విజయనగరం-వకుల్ జిందాల్, అనకాపల్లి- ఎం. దీపిక, సత్యసాయి జిల్లా- వి.రత్న, పార్వతీపురం మన్యం - ఎస్వీ మాధవరెడ్డి, కాకినాడ- విక్రాంత్ పాటిల్, గుంటూరు- ఎస్. సతీష్ కుమార్, అల్లూరి జిల్లా - అమిత్ బర్దార్, తూర్పుగోదావరి- డి. నరసింహ కిషోర్, అన్నమయ్య జిల్లా- వి. విద్యాసాగర్ నాయుడు, కోనసీమ జిల్లా - బి. కృష్ణారావు, కృష్ణా ఎస్పీ- ఆర్.గంగాధర్‌రావు, పశ్చిమగోదావరి జిల్లా - అద్నాన్ నయీమ్ అస్మి, ఏలూరు జిల్లా- కె.ప్రతాప్ శివకిశోర్, పల్నాడు జిల్లా - కె. శ్రీనివాసరావు, ప్రకాశం- ఏ.ఆర్.దామోదర్, కర్నూలు- జి. బిందు మాధవ్, నెల్లూరు జిల్లా- జి. కృష్ణకాంత్, నంద్యాల- అధిరాజాసింగ్ రానా, కడప - వి. హర్షవర్ధన్ రాజు, అనంతపురం - కేవీ మురళీ కృష్ణ, బాపట్ల- తుషార్ డూడీ, తిరుపతి - ఎల్.సుబ్బారాయుడు (ఎర్రచందనం టాస్క్ ఫోర్స్ ఎస్పీగా అదనపు బాధ్యతలు).

విశాఖ సిటీ డిప్యూటీ కమిషనర్ 1- అజితా వేజెండ్ల, విశాఖ సిటీ డిప్యూటీ కమిషర్ 2గా తుహిన్ సిన్హా, ఏపీఎస్పీ విజయనగరం బెటాలియన్ కమాండెంట్- మల్లికాగార్గ్, ఎన్టీఆర్ జిల్లా డిప్యూటీ పోలీస్ కమిషనర్‌గా (శాంతి భద్రతలు) గౌతమీ శాలి, ఇంటెలిజెన్స్ అడ్మిన్ ఎస్పీగా వి.గీతాదేవిని నియమించారు.

## మహిళలకు చంద్రబాబే భరోసా

**టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్**



అమరావతి (చైతన్యరథం): నంద్యాలలో మైనర్ బాలికపై అత్యాచార ఘటనకు పాల్పడిన వారిపై పోలీసులు వెంటనే అరెస్ట్ చేయాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్ డిమాండ్ చేశారు. అమరావతిలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ... మైనర్ బాలికపై హత్యాచార ఘటనకు పాల్పడిన నిందితులపై కేసు నమోదు చేసి అరెస్ట్ చేయాలని ఆయన జిల్లా ఎస్పీని కోరినట్టు తెలిపారు. ఏపీలో మహిళలపై ఎవరు ఇబ్బందులు పెట్టిన వారిపై చంద్రబాబు చూస్తూ ఊరుకోరని వారు ఎంతటి వారైనా వారిపై చర్యలు ఉంటాయని ఆయన తెలిపారు. తెలుగుదేశం ప్రభుత్వంలో మహిళలకు చంద్రబాబు అంటే భరోసా అని మరోసారి రుజువైందన్నారు. అనకాపల్లి బాలిక హత్య కేసులో నిందితుడి ఆత్మహత్యే ఇందుకు నిదర్శనమని, గత ఐదేళ్లుగా లేని దిశా చట్టం పేరుతో జగన్ రాష్ట్రంలో మహిళలను మోసం చేశారని అన్నారు. చిన్నారుల భవితకు చంద్రబాబు బాటవేశారని మహిళలకు భద్రతా భరోసా తెలుగుదేశంతోనే సాధ్యమని తెలిపారు. గత ఐదేళ్లగా వైసీపీ ప్రభుత్వం హయాంలో ఏపీలో చేసిన అరాచకాలు, దళితులపై దాడులు, బీసీ, మైనారిటీలపై వేదింపులకు పాల్పడుతూ అక్రమ కేసులు పెట్టి ఇబ్బందులకు గురిచేశారని అన్నారు. జగన్ పాలనలో జరిగిన అక్రమాలు అక్రమ కేసులు వారికి కనిపించటం లేదా? అని అంబటి ఆరోపణలను పాతర్ల రమేష్ తీవ్రంగా ఖండించారు. వైసీపీ హయాంలో తెలుగుదేశం పార్టీ నాయకుల పైన అక్రమ కేసులు పెట్టి జైల్లో పెట్టినప్పుడు అంబటి నోరు మూసుకుపోయిందా అని ఆయన ఖండించారు. సిగ్గు లేకుండా అంబటి తెలుగుదేశం నాయకులు అక్రమ కేసులు పెడుతున్నారని అంబటి చేసిన వ్యాఖ్యలను ఆయన తీవ్రంగా ఖండించారు.

# కార్పొరేట్‌కు ధీటుగా చిలకలూరిపేట వంద పడకల ఆస్పత్రి

**- చిలకలూరిపేట వంద పడకల ఆస్పత్రిని పరిశీలించిన ప్రత్తిపాటి పుల్లారావు**

**- ఆస్పత్రి అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై వైద్యులతో సమీక్ష**



**చిలకలూరిపేట (చైతన్యరథం):** కార్పొరేట్ ఆస్పత్రులకు ధీటుగా స్థానిక వంద పడకల ఆస్పత్రిని తీర్చిదిద్ది తీరుతామని ప్రకటించారు మాజీమంత్రి, చిలకలూరిపేట తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు. ముఖ్య మంత్రి చంద్రబాబు, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి వై.సత్యకుమార్ సహకారంతో పట్టణ ప్రజ ల వైద్య అవసరాలకు పెద్దదిక్కుగా ఆ ఆస్పత్రిని త్వరలోనే సకల వసతులతో అభివృద్ధి చేసి చూపిస్తామని హామీ ఇచ్చారు. శనివారం చిలక లూరిపేట వంద పడకల ఆస్పత్రిని పరిశీలించిన ఆయన అన్ని విభాగాల్లోకి వెళ్లి రోగులకు అందుతున్న సేవలు, వసతుల గురించి తెలుసుకున్నా రు. అనంతరం వైద్యులు, సిబ్బందితో సమీక్ష నిర్వహించిన ఆస్పత్రి అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. విభాగాల వారీగా సమస్యలు, ఆస్పత్రికి కావాల్సిన పరికరాలు, సిబ్బంది, ఇతర వివరాలు తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ చిలకలూరి పేటలో తెలుగుదేశం పార్టీ గత ప్రభుత్వంలో రూ.18.57 కోట్లు నాబార్డు నిధులతో ఈ 100పడకల ఆస్పత్రినిర్మాణం ప్రారంభించామన్నారు. చుట్టుపక్కల నుంచి వచ్చే పేదలు, చిలకలూరిపేటలో ఎక్కువ ఉండే దిగువ మధ్యతరగతి కోసమే ఈ ఆస్పత్రిని మంజూరు చేయించి నిధులు కూడా తీసుకొచ్చామ ని తెలిపారు ప్రత్తిపాటి. వైకాపా హయం వైఫల్యం, చేతగానితనంతో ఐదేళ్లుగా పనులన్నీ నిలిచి పోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికీ ఆస్పత్రికి పూర్తిస్థాయిలో వైద్యులు, సిబ్బంది, పరికరాలు సమకూర్చక పోవడం దారుణమన్నా రాయన. స్థానిక మాజీ ఎమ్మెల్యే విడదల రజినీ ఆరోగ్యశాఖ మంత్రిగా ఉండి కూడా దీనిని పట్టించుకోలేదని వాపోయారు. ఈ నేపథ్యంలోనే రాష్ట్రంలో ఉన్న వంద పడకల ఆస్పత్రుల్లోకెల్లా చిలకలూరిపేట పట్టణ హాస్పటల్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దడంపైనే దృష్టి పెట్టామన్నారు. ఆస్పత్రి పరిసరాలు బావుండాలని వైద్యులకు కూడా సూచించినట్లు తెలిపారు. అవసరమైన గదులకు ఏసీ సౌకర్యం కూడా కల్పించాలని సూచించారు ప్రత్తిపాటి. ఇక్కడే వైద్యులు, సిబ్బంది కొరత ఉంటే కొంతమందిని డిప్యుటేషన్‌పై పంపించారని.. అవన్నీ చక్కదిద్దాల్సిన అవసరం ఉందన్నా. ప్రస్తుతం వైద్యఆరోగ్యశాఖ మంత్రిగా మంచి వ్యక్తి సత్యకుమార్ యాదవ్ వచ్చారని, మంచి ఆస్పత్రిగా తీర్చిదిద్దేందుకు గాను ఆయనను ఒకసారి ఆహ్వానిస్తానని పేర్కొన్నారు. పేదలకు నాణ్యమైన వైద్యం అందుబాటులో ఉండాలని, వారిపై ఆర్థికభారం పడకూడదని చెప్పారు. మొదటిసారి పరిశీలనకు వచ్చిన సందర్భంగా వైద్యులు, సిబ్బంది ఇబ్బందులు ఏంటో తెలుసుకోవడం జరిగిందన్నారు. అవుట్‌సోర్సింగ్ సిబ్బందితో పాటు కావాల్సిన పరికరాలను కూడా సమకూర్చుకోవాల్సిన అవసరం ఉందన్నారు.

మెడికల్ స్టోర్‌లో ఏసీ లేదని, తక్షణమే దాన్ని ఏర్పాటుకు చర్యలు తీసుకుంటా మన్నారు. రక్తనిధి కేంద్రానికి కావాల్సిన మౌలిక వస తులు, మ్యాన్‌పవర్ ఇవ్వాలన్నారు. జాతీయ రహదారి పక్కన ఉంది కాబట్టి ట్రామా కేర్ సెంటర్ ఉంటే ప్రమాదాల కేసులకు ఉపయోగపడు తుందన్నారు. మార్చురీ బాక్సు ఒకటే ఉందని చెప్పారని, మరో రెండు కావాలని అడిగారన్నారు. అంబులెన్స్, పోలీస్ అవుట్ పోస్ట్ కూడా ఏర్పాటు చేయాలని కోరారన్నారు. అవన్నీ పరిశీలిస్తామని చిలకలూ రిపేట వంద పడకల ఆస్పత్రిని ఉన్నతమైన ప్రాంతీయ ఆస్పత్రిగా తీర్చిద్దాలంటే సరిపడా వైద్యులు, సిబ్బందితో పాటు వైద్య పరికరాలను సమకూర్చాల్సిన అవసరం ఉందన్నారు. అలానే ఆరోగ్యశ్రీ స్థానంలో ఎన్టీఆర్ వైద్యం తీసుకొచ్చామని, నెల రోజుల్లో ఆరోగ్య బీమా రానుందని, చంద్రబాబు ఇచ్చిన హామీ మేరకు ప్రతిఒక్కరికీ రూ.25 లక్షలతో ఆరోగ్య బీమా కూడా అతి త్వరలోనే అందిస్తామన్నారు. ఆరోగ్య బీమా వస్తే డబ్బులు లేకపోయినా ప్రతి పేదవాడు ధైర్యంగా వైద్యం పొందుతారని పేర్కొన్నారు. ఆర్థికంగా ఆలోచించే అవసరం లేకుండా ఉంటుందన్నారు.

## శ్రీ చైతన్య అధినేత డా. బి.ఎస్.రావుకు ఘన నివాళ్లు

**- ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య**



**నందిగామ (చైతన్యరథం):** శ్రీచైతన్య విద్యాసంస్థల అధినేత డా. బి.ఎస్.రావు ప్రథమ వర్ధంతిని పురస్కరించుకొని ఎన్టీఆర్ జిల్లా నందిగామ శ్రీ చైతన్య టెక్నో పాఠశాలలో ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య నివాళులర్పించారు. ఆయన చేసిన సేవలు కొని యాడుతూ నందిగామ శ్రీ చైతన్య ఈ టెక్నో పాఠశాలలో ప్రిన్సిపల్ రమేష్ పవారి, ఏజీఎం మురళీకృష్ణ, ఉపాధ్యాయులతో కలసి బి.ఎస్ రావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. దేశ విద్యారంగం చరిత్రలోనే కనీవినీ ఎరుగని రికార్డ్ ఫలితాలు సృష్టించి తెలుగు ప్రజల కీర్తిని జాతీయ స్థాయిలో రెపరెపలాడించిన మహోన్నత వ్యక్తి బి.ఎస్.రావుని ప్రశంసించారు. తొలి నుంచే శిక్షణలో విప్లవాత్మకమైన మార్పులు చేపట్టి, సంచలనాత్మకమైన ప్రోగ్రామ్‌లు సృష్టించి అద్భుత ఫలితాలలో శ్రీచైతన్య అగ్రస్థానంలో నిలిపిన విద్యా ప్రధాతని పేర్కొన్నారు. రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో అటు బోర్డు పరీక్షలతో పాటు ఇటు ఒలింపియాడ్‌లోనూ మరెవ్వరికీ సాధ్యంకాని ఫలితాలతో చరిత్ర సృష్టించారు. శ్రీచైతన్య స్కూల్స్, కాలేజీలను 21రాష్ట్రాలలో విస్తరించి 900 పైగా బ్రాంచీలతో, 9 లక్షలకుపైగా విద్యార్థులతో, 50వేలకు పైగా అ ధ్యాపక ,అధ్యాపకేతర సిబ్బందితో ఆసియా ఖండంలోనే అతిపెద్ద విద్యాసంస్థగా నిలిపారన్నారు. అనంతరం గ్రీన్ ఇండియా మిషన్ కార్యక్రమంలో భాగంగా శ్రీ చైతన్య టెక్నో పాఠశాలలో మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్నారు.

## వైసీపీ సర్కార్ నిర్లక్ష్యానికి పరిటాల శ్రీరామ్ చేతల్లో సమాధానం

**- కక్కలపల్లి టమోటా మార్కెట్ కు సొంత ఖర్చులతో రహదారి**

**- మండీల నిర్వాహకుల విజ్ఞప్తితో వెంటనే స్పందించిన పరిటాల శ్రీరామ్**

**- టిప్పర్లు, జేసీబీలు, రోలర్లను పంపి మట్టి రోడ్డు వేయించిన శ్రీరామ్**



**ధర్మవరం (చైతన్యరథం):** నిత్యం వేలాది వాహనాలు వివిధ ప్రాంతాల నుంచి వచ్చి వెళ్లే రహదారి అది.. రైతులు , వ్యాపారులు ప్రతి రోజు వినియోగించే రోడ్డు అది.. కానీ ఎటు చూసినా గుంతలు, గుంతలే.. రాత్రి వేళ్లలో చిన్న పాటి ప్రమాదాలు.. ఇదీ... జిల్లాలోనే కాకుండా కర్ణాటక ప్రాంతంలో కూడా ప్రసిద్ధి చెందిన కక్కలపల్లి టమోటాకు వెళ్లే రహదారి పరిస్థితి. జాతీయ రహదారి నుంచి మార్కెట్ కు వెళ్లే దారి అధ్వాన్నంగా ఉన్నా.. గత వైసీపీ సర్కార్ పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేస్తూ వచ్చింది. తాజాగా ప్రభుత్వం మారడంతో అక్కడి వ్యాపారులు, వాహనదారులంతా ధర్మవరం టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ వద్దకు వచ్చారు. సమస్యను వివరించారు. వెంటనే స్పందించిన పరిటాల శ్రీరామ్... ప్రభుత్వం అక్కడ రోడ్డు మంజూరు చేసే లోపు సమయం పడుతుందని భావించి.. అక్కడికి జేసీబీ, టిప్పర్లు, రోలర్లు పంపించారు. గుంతలు పడ్డ చోట మొత్తం మట్టితో రోడ్డు వేయించారు. పరిటాల శ్రీరామ్ అడిగిన వెంటనే స్పందించినందుకు వ్యాపారులు, వాహనదారులు కృతజ్ఞతలు తెలిపారు. ప్రతి రోజు అనంతపురం జిల్లా నుంచే కాకుండా ఇతర జిల్లాలు, కర్ణాటక, తెలంగాణ నుంచి కూడా టమోటాల వాహనాలు వస్తుంటాయని, తిరిగి ఇతర రాష్ట్రాలకు వెళ్తుంటాయని.. అలాంటి వాహనాధారులు ఈ రోడ్డులో వచ్చేందుకు చాలా ఇబ్బందులు పడ్డారన్నారు. ఇప్పుడు మట్టి రోడ్డు వేయించడంతో కొంత ఉపశమనం ఉంటుందన్నారు. త్వరలోనే తార్ రోడ్డు వేయిస్తామని శ్రీరామ్ హామీ ఇచ్చినందుకు వారు ధన్యవాదాలు తెలిపారు.

## ధరల నియంత్రణలో భాగంగానే రైతుబజార్లు

**- తక్కువ ధరలకే నాణ్యమైన బియ్యం, కందిపప్పు పంపిణీ చేసిన ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు**



**మండపేట (చైతన్యరథం):** అధిక ధరల నియంత్రణలో భాగంగా మండపేట రైతుబజారులో తక్కువ ధరలకే నాణ్యమైన బియ్యం, కందిపప్పును అందుబాటులో ఉంచామని ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు అన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం సాయంత్రం ఆయన జనసేన, బీజేపీ, టీడీపీ నాయకులు, కార్యకర్తలు మరియు అధికారులతో కలిసి పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కౌంటర్‌ను ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే వేగుళ్ల మాట్లాడుతూ... మార్కెట్ ధరలకన్నా తక్కువ ధరలకు బియ్యం, కందిపప్పు ప్రజలకు అందించడం జరుగుతుందని, ఈ అవకాశాన్ని ప్రతీఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ చుండ్రు శ్రీ వరప్రకాష్, టీడీపీ పట్టణ అధ్యక్షులు ఉంగరాల రాంబాబు, తదితర్లు పాల్గొన్నారు.

## ఎమ్మిగనూరులో ప్రారంభమైన వలసలు

**- తెదేపా గూటికి వైఎస్ఆర్‌సీపీ కౌన్సిలర్లు, వార్డు మెంబర్లు**

**ఎమ్మిగనూరు (చైతన్యరథం):** నియోజకవర్గంలో పలువురు వైఎస్ఆర్‌సీపీ కౌన్సిలర్లు, 5వ వార్డు అమానుల్లా, 7వ వార్డు ఎరుకల సూరి, 11వ వార్డు గట్టు రఫీక్, 15వ వార్డు ఇషాక్, 23వ వార్డు చంద్రమోహన్ రెడ్డితో పాటు 29వ వార్డు రజితమ్మ మరియు వార్డు మెంబర్లు ఎమ్మిగనూరు ఎమ్మెల్యే డా బి.విజయనాగేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర్‌రెడ్డి, టీడీపీ పరిశీలకుడు శ్రీరాములు వారికి పసుపు కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ.. గతంలో వైసీపీ ప్రభుత్వ హయంలో పేరుకు మాత్రమే కౌన్సిలర్లుగా ఉంటూ వార్డులోని ప్రజలకు ఎటువంటి అభివృద్ధి చేయలేక మనసు చంపుకొని బొమ్మల మాదిరి ఉన్నామని, కనీసం ఇప్పుడైనా తమని నమ్ముకొని ఓట్లు వేసిన వార్డు ప్రజలకు చేతనైనంత అభివృద్ధి చెయ్యాలని నిశ్చయించుకొని డైనమిక్ లీడర్, ఎమ్మిగనూరు ఎమ్మెల్యే డా బి.విజయనాగేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నట్లు వారు తెలిపారు.





కాలికి శస్త్రచికిత్స చేయుంచుకొన్న మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డిని జవహర్ నగర్‌లో స్వగృహంలో మార్కాపురం మెడికల్ కాలేజీ స్టాఫ్ మరియు ఆసుపత్రి వైద్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గౌరవ శాసనసభ్యులు మెడికల్ కాలేజి ప్రగతి గురించి వాకబు చేసారు.